మామిడి పండ్ల ఎగుమతులను విస్తరించాలి

మామిడి పండ్ల ప్రదర్శనను ప్రారంభించిన అదనపు కలెక్టర్

సంగారెడ్డి, మే 16 : మామిడి పండ్ల ఎగుమతులను విస్తరించి, రైతులు ఎదగాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని అస్తబల్ ఫల పరిశోధన కేంద్రంలో రెండు రోజులు మామిడి పండ్ల ప్రదర్శన ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌తో పాటు బెంగళూర్‌కు చెందిన ఏఐసీ ఆర్పీ కేంద్ర శాస్త్రవేత్త ప్రకాశ్ పాటిల్ కలిసి ఫల ప్రదర్శనను జ్యోతి వెలిగించి ప్రాంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మా ట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో రకాల మామిడి పండ్లు పండుతున్నా ప్రపంచ దేశాలకు ఎగుమతి చేయలేక పోతున్నామన్నారు. దేశం నుంచి కేవలం రిలయన్స్ సంస్థ ఒక్కటే ప్ర పంచ దేశాలకు మామిడి పండ్లను ఎగుమతి చేసి లాభాలు గడిస్తుందన్నారు. రైతులు సమష్టిగా మామిడి తోటల పెంపకంపై దృష్టి సారించి ఎగుమతులను విస్తరించి మంచి లాభాలు గడించవచ్చని సూచించారు. ఈ ఫల పరిశోధన కేంద్రంలో దేశంలోనే రెండోస్థానం కలిగి 477 రకాల పండ్ల రకాలను పెంపొందిండం అభినందనీయన్నారు. కేవ లం మామిడి ప్రదర్శనలో 260కి పైగా పం డ్లను ఏర్పాటు చేసి అందరినీ అబ్బురపర్చడం మరో విశేషమని అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త సుచి త్ర, శాస్త్రవేత్త హరికాంత్‌తో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అధికారులు, ఉద్యానవన అధికారులు, రైతులు పాల్గొన్నారు.

సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన మామిడి రకాలను సందర్శిస్తున్న అధికారులు

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

గుమ్మడిదల: నల్లవల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ పరమేశం

గుండ్లమాచునూర్‌లో ధాన్యం బస్తాలు పరిశీలిస్తున్న డీపీఎం కొమురయ్య

గుమ్మడిదల, మే 16 : ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ పరిశీలించారు. శుక్రవారం మండలంలోని నల్లవల్లి, కొత్తపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ పరమేశం అకస్మికంగా తనిఖీ చేసి ధాన్యాన్ని పరిశీలించారు. ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు పాటించాలని ఐకేపీ నిర్వాహకులకు ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటి వరకు రైతులు తీసుకొచ్చిన ధాన్యం వివరాల రికార్డులను పరిశీలించారు. కాంట వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్‌మిల్లులకు, గోదాంలకు తరలించాలని సూచించారు.

హత్నూరలో..

హత్నూర, మే16 : రైతులకు ఇబ్బందులు కలుగకుండా సకాలంలో ధాన్యం కొనుగోలు చేయడానికి కృషి చేస్తామని డీపీఎం కొమురయ్య తెలిపారు. హత్నూర మండలం గుండ్లమాచునూర్, చందాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కూలీలు దొరక్కపోవడంతో కొనుగోలు చేయడంలో ఆలస్యమవుతుందన్నారు. కార్యక్రమంలో డీపీఎం జయశ్రీ, ఏపీఎం దేవేందర్ పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు

మునిపల్లిలో పరిశీలిస్తున్న మేనేజర్ చంద్రశేఖర్

మునిపల్లి, మే 16 : జొన్నల కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రం మేనేజర్ చంద్రశేఖర్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన మునిపల్లి అదర్శ పాఠశాలలో జొన్నల కేంద్రాన్ని రాష్ట్ర మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రం మేనేజర్ చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జొన్నల కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతులకు కొనుగోలు కేంద్రం వద్ద అధికారులు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. మునిపల్లి మండలంలో ఇప్పటి వరకు 19 వందల మెట్రిక్ టన్నుల జొన్నలను కొనుగోలు చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. కొనుగోలు కేంద్రంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

వైభవంగా రంగనాథస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

కల్యాణానికి హాజరైన మంత్రి దామోదర రాజనర్సింహ

కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న మంత్రి దామోదరరాజనర్సింహ

అందోల్, మే 16 : అందోల్‌లోని రంగనాథస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కల్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. మంత్రి దామోదర రాజనర్సింహతో పాటు భక్తులు పెద్ద ఎత్తున హాజరై కల్యాణాన్ని తిలకించారు. అనంతరం నిర్వాహకులు మంత్రిని ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్టేట్‌మార్క్‌ఫెడ్ డైరెక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ప్రదీప్‌గౌడ్, సురేందర్‌గౌడ్, ఆలయ ప్రధాన అర్చకులు శ్యాంనాథ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

రిలే నిరాహారదీక్షలు చేస్తున్న రైతు జేఏసీ నాయకులు, మహిళలు

గుమ్మడిదల, మే16 : 101 రోజుకు రిలే నిరాహారదీక్షలు చేరుకున్నాయి. గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ప్యారానగర్ గ్రామ శివారులో ఏర్పాటు కాబోతున్న డంపింగ్‌యార్డును రద్దు చేయాలని నల్లవల్లి, ప్యారానగర్ గ్రామస్తులు చేస్తున్న రిలే నిరాహారదీక్షలు శుక్రవారానికి 101వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ దీక్షలకు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం స్పందించకపోవడం అన్యాయమన్నారు. వెంటనే స్పందించి ఇక్కడి గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని రైతు జేఏసీ నాయకులు కోరారు.

కాలుష్యజలాలతో నష్టం వాటిల్లుతుందని వినతి

గుమ్మడిదల, మే 16 : కాలుష్య జలాలతో రైతులకు నష్టం వాటిల్లుతుందని తహసీల్దార్‌కు రైతునాయకుడు వినతి పత్రాన్ని అందజేశారు. శుక్రవారం గుమ్మడిదల తహసీల్దార్ పరమేశానికి బొంతపల్లి గ్రామానికి చెందిన రైతు నాయకుడు గిద్దేరాజు వినతి పత్రాన్ని అందజేశారు. ఇటీవల కురుస్తున్న వానలకు బొంతపల్లి పారిశ్రామికవాడలోని రసాయన పరిశ్రమలు ఇష్టారీతిన రసాయన వ్యర్థజలాలను వదలడం వల్ల పంట పొలాలు, దిగువ ప్రాంతంలో ఉన్న రాయుడి చెరువు రసాయన వ్యర్థజలాలతో కలుషితమైతున్నాయని తహసీల్దార్‌కు వివరించారు. ఈ విషయంపై జిల్లా, పీసీబీ అధికారులు చర్యలు తీసుకునేలా కృషి చేయాలని విన్నవించారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి భూమిపూజ

భూమిపూజ చేస్తున్న సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి

ఝరాసంగం, మే 16 : మండల పరిధిలోని బర్దిపూర్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి శుక్రవారం సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి అవధూతగిరి మహారాజ్, నాయకులు ఉజ్వల్ రెడ్డితో కలిసి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ ముబీన్, మండల అధ్యక్షుడు హన్మంత్‌రావు పాటిల్, నాయకులు మంకాల్ సుభాష్, మల్లికార్జున్ రెడ్డి, మల్లన్న పటేల్, గుండారెడ్డి, నర్సింహారెడ్డి, నాగిరెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, నతానీయెల్, జగదీశ్వర్ రెడ్డి, వేణుగోపాల్, అశ్విన్ పటేల్, డాక్టర్ రమ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలన

మర్రి అంగన్‌వాడీ కేంద్రంలో వివరాలను సేకరిస్తున్న కేంద్ర బృందం

కోహీర్, మే 16 : మండలంలోని మర్రి, ఖానాపూర్ గ్రామాల అంగన్‌వాడీ కేంద్రాలను కేంద్ర అధికారులు పరిశీలించారు. శుక్రవారం సుపోషిత్ గ్రామ పంచాయత్ ఎంపికలో భాగంగా వారు అయా కేంద్రాలను సందర్శించి విద్యార్థుల ఎత్తు, బరువు, చదువులు, పౌష్టికాహారం, తదితర వివరాలను సేకరించారు. కేంద్ర బృందం సభ్యులు శివానీ, ఆనంద్, ఐసీడీఎస్ జిల్లా అధికారి లలిత కుమారి, అంగన్‌వాడీ టీచర్లు, ఉన్నారు.

ఝరాసంగంలో..

ఝరాసంగం, మే 16 : మండల పరిధిలోని పొట్టిపల్లి, కృష్ణాపూర్, చిల్కేపల్లి గ్రామాల్లోని సుపోషిత్ అంగన్‌వాడీ కేంద్రాలను శుక్రవారం కేంద్ర బృందంతో కలిసి డీడబ్ల్యూవో లలితకుమారి పరిశీలించారు. కేంద్ర బృందం సభ్యులు శివానీ, ఆనంద్, సీడీపీవో అంజమ్మ, డీసీ స్వామి, బీసీ పవన్ కుమార్, సూపర్‌వైజర్ అనిత, రాధ, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

నాణ్యత డొల్లా..

అప్పుడే పగిలిన బాక్స్ డ్రైన్ స్లాబ్‌లు

ఆర్వీపురంలో జాతీయ రహదారిపైన విరిగిపోయిన బాక్స్ డ్రైన్ స్లాబ్

రామచంద్రాపురం, మే 16 : 65వ జాతీయ రహదారి ఆరులేన్ల విస్తరణలో భాగంగా ఇటీవల నేషనల్ హైవే అధికారులు రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. రోడ్డు విస్తరణలో భాగంగా అధికారులు రోడ్డుకు ఇరువైపులా వర్షపునీరు వెళ్లేందుకు బాక్స్ డ్రైన్ నిర్మాణం చేపట్టారు. అయితే రోడ్డు విస్తరణలో భాగంగా చేపట్టిన బాక్స్ డ్రైన్‌పైన స్లాబ్‌లకు అప్పుడే పగులు వచ్చి విరిగిపోయాయి. కాంట్రాక్టర్ ఏమాత్రం నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా, సరిగ్గా క్యూరింగ్ చేయకపోవడంతో డ్రైన్ పైన్ వేసిన స్లాబ్‌లు విరిగిపోయాయి. రోడ్డుకు ఇరువైపులా పలు చోట్ల స్లాబ్‌లు విరిగిపోవడంతో స్థానికంగా చర్చ జరుగుతుంది. బాక్స్ డ్రైన్ నిర్మించిన రోజుల వ్యవధిలోనే పగిలిపోవడం ఏంటి అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. స్లాబ్‌లు పగిలిపోయి డ్రైన్‌లోనే పడిపోవడంతో వర్షపునీరు సాఫీగా వెళ్లకుండా అందులోనే నిలిచిపోతున్నాయి. రోడ్డు వెంట ఎక్కడపడితే అక్కడ స్లాబ్‌లు విరిగిపోవడంతో రాత్రి వేళల్లో వాటిపై నుంచి నడిచే పాదచారులు, రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణాలకు వెళ్లేందుకు వాహనదారులు బాక్స్ డ్రైన్‌ని దాటే క్రమంలో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్నది. దీనికి తోడు వర్షపు నీరు ఎక్కడికి వెళ్లకుండా అందులోనే ఉంటే దోమలు పెరిగి రోగాలు వచ్చే అవకాశాలు కూడా ఉన్నాయి. వెంటనే నేషన్ హైవే అధికారులు స్పందించి బాక్స్ డ్రైన్ స్లాబ్‌లకు మరమ్మతులు చేపట్టి నాణ్యతను పరిశీలించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

విగ్రహాలను ఊరేగింపులో ఆలేటి కుటుంబ సభ్యులు

గుమ్మడిదల,మే 16 : భ్రమరాంబమల్లికార్జున స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు కనుల పండువగా ప్రారంభమయ్యాయి. మండలంలోని కొత్తపల్లిలో బీఆర్ఎస్ నాయకుడు ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి, బొంతపల్లి మాజీ సర్పంచ్ ఆలేటి నవీనాశ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమయ్యా యి. శుక్రవారం విగ్రహాలను ఊరేగింపు నిర్వహించారు.

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

దోమడుగులో మ్యాన్‌హోల్ పడిన కారును తోస్తున్న గ్రామస్తులు

గుమ్మడిదల, మే 16 : మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగులో రోడ్డుపై మ్యాన్ హోల్ తెరిచి ఉండడంతో ప్రమాదకరంగా మారింది. ఇటీవల మున్సిపల్ అధికారులు యూజీడీపై శ్రద్ధ వహించకపోవడంతో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అధ్వానంగా మారిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. డ్రైనేజీ రోడ్డుపై ప్రవహిస్తుండడంతో దుర్గంధం వస్తుందని వాపోతున్నారు. దీంతో ఇటీవల మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులు డ్రైనేజీ నీటిని తొలిగించారు. డ్రైనేజీపై ఉన్న కప్పులు లేకపోవడంతో తరుచూ ప్రమాదాలు జరగుతున్నాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు. శుక్రవారం దోమడుగు గ్రామంలోకి వెళ్తున్న కారు డ్రైనేజీ మ్యాన్‌హోల్ ఇరుక్కపోయింది. దీంతో స్థానికులు బయటకు తీశారు.

పంచాయతీ కార్యదర్శిపై గ్రామస్తుల ఫిర్యాదు



గ్రామపంచాయితీ బుక్ పై రాసి వసూలు చేసిన మొత్తం బిల్లు, ఆన్‌లైన్‌లో చూపిస్తున్న మొత్తం

నంగునూరు, మే 16 : ఇంటి బిల్లును ఉన్నదానికంటే అధికంగా వసూలు చేస్తుందని మండల పరిధిలోని గట్లమల్యాల గ్రామ పంచాయతీ కార్యదర్శిపై గ్రామస్తులు కలెక్టరేట్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. గ్రామ పంచాయతీ రసీదులో అధికంగా, ఇష్టానుసారంగా వసూలు చేస్తూ.. ఆన్‌లైన్‌లో మాత్రం తక్కువ బిల్లు కడుతున్నారని ఆరోపించారు. ఒక వ్యక్తి ఇంటిపై రూ. 1000 వసూలు చేసి, ఆన్‌లైన్‌లో రూ. 577 చెల్లిస్తున్నారని చెప్పారు. ఇలా అన్ని ఇండ్లకు వసూలు చేస్తున్నారని, ఇది ముమ్మాటికీ ప్ర భుత్వ నిబంధనలకు విరుద్ధమే కాకుండా పేదలను దోచుకోవడమే అని గ్రా మస్తులు వాపోయారు. వీధి లైట్లు వేయాలన్నా, ఉపాధి హామీలో పని కల్పించాలన్నా ఇంటి బిల్లు, నల్ల బిల్లు చెల్లిస్తేనే చేస్తానని చెబుతుందని గ్రామస్తులు తెలిపారు. నూతన ఇండ్ల మంజూరు కోసం వెళ్తే ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. ప్రజాప్రతినిధులు లేకపోవడంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందని గ్రామస్తులు అన్నారు. ఈ మేర కు తక్షణమే విచారణ జరిపి న్యాయం చేయాలని ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు.

అక్రమ కట్టడాల కూల్చివేత

అమీన్‌పూర్, మే 16 : అమీన్‌పూర్ తహసీల్దార్ రామస్వామి ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు కొనసాగిస్తున్నారు. శుక్రవారం సుల్తాన్‌పూర్ సర్వేనంబర్ 30లో కబ్జాలకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదుతో జేసీబీలతో నేలమట్టం చేశారు. ప్రభుత్వ స్థలం కబ్జాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.

రోడ్డుప్రమాదంలో మహిళ మృతి

రాయికోడ్, మే 16 : రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన ఘటన రేగోడ్ మండల పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై నారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం జగిరాల గ్రామానికి చెందిన వీరమ్మ (55), కొడుకుతో కలిసి బైక్‌పై మునిపల్లి మండల పరిధిలోని పీల్గోడి గ్రామంలో బంధుల ఇంట్లో శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో యూసుపూర్ గ్రామ శివారులో రోడ్డుపై నిలిపి ఉంచిన బైక్‌ను వెనుక నుంచి వచ్చిన కారు ఢీకొన్నది. ఈఘటనలో వీరమ్మ తీవ్రగాయాలు కాగా, కొడుకు బస్వరాజుకు గాయాలు కావడంతో జహీరాబాద్ దవాఖానకు తరలించారు. అప్పటికే వీరమ్మ మృతిచెందింది. మృతురాలు అన్న వీర్‌శెట్టి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

సర్కారు బడుల్లోనే పిల్లలను చేర్పించాలి

కోహీర్ : మాచిరెడ్డిపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

సిర్గాపూర్, మే 16 : సర్కారు బడుల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని, ఎంఈవో నాగారం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలల హెచ్ఎంలు, టీచర్లు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్కారు బడిలోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుదని తెలిపారు.

కోహీర్‌లో..

కోహీర్, మే 16 : మండలంలోని మాచిరెడ్డిపల్లి, దిగ్వాల్ గ్రామాల్లో బడిబాటను నిర్వహించారు. ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఇండ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఉచితంగా అందించే ప్రభుత్వ బడులకు పిల్లలను పంపించాలని సూచించారు. ఈ సందర్భంగా ర్యాలీలు నిర్వహించారు.

జిన్నారంలో..

జిన్నారం, మే 16 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెంచే కార్యక్రమంలో భాగంగా బడిబాట కార్యక్రమాన్ని మండల విద్యాధికారి కుమారస్వామి ప్రారంభించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఉపాధ్యాయులు బడిబాట ర్యాలీ నిర్వహించారు. అనంతరం తల్లిదండ్రులను కలిసి విద్యార్థుల పేర్లను నమోదు చేసి ప్రవేశాలు కల్పించారు.

హత్నూరలో..

హత్నూర, మే16 : ప్రభుత్వ బడుల్లో మెరుగైన విద్య అందుతుందని ప్రతిఒక్కరూ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని ప్రధానోపాధ్యాయుడు కందప్ప కోరారు. శుక్రవారం హత్నూర మండలం దౌల్తాబాద్ ప్రభుత్వ పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. నేడు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు పోటీపరీక్షల్లో రాణిస్తూ ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకుంటున్నట్లు తెలిపారు. విశ్రాంత ఉపాధ్యాయుడు గంగరాం, సీఆర్‌పీ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణ కరపత్రం విడుదల

కరపత్రం విడుదల చేస్తున్న ఆశ్రమ పీఠాధిపతులు

ఝరాసంగం, మే 16 : మండల పరిధిలోని మేదపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన జగద్గురు మహాత్మా బసవేశ్వర విగ్రహ విష్కరణ ఈ నెల 18న నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. సంబంధిత కరపత్రాన్ని, గోడపత్రికను శుక్రవారం బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో పీఠాధిపతులు 1008 వైరాగ్య శిఖమణి అవధూతగిరి మహారాజ్, మహామండలేశ్వర సిద్ధేశ్వరానందగిరి మహారాజ్ విడుదల చేశారు. వివిధ గ్రామాల నుంచి భారీ సంఖ్యలో హాజరై బసవేశ్వర విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భక్తులకు పిలుపునిచ్చారు. గ్రామ ఉత్సవ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్, తదితరులు ఉన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలిగించాలి

ట్రాన్స్‌ఫార్మర్ ఎర్తింగ్ వైరు తగిలి మృతిచెందిన పశువులు

జహీరాబాద్, మే 16 : జహీరాబాద్ పట్టణ పరిధిలోని రంజోల్‌లో ప్రమాదాలకు నిలయంగా మారిన ట్రాన్స్‌ఫార్మర్లను తొలిగించాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్ సమీపంలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌కు సంబంధించిన ఎర్తింగ్ వైర్‌కు మూగజీవాలు తగిలి ప్రాణాలను కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గురువారం సాయంత్రం ట్రాన్స్‌ఫార్మర్ సమీపంగుండా వెళ్తున్న రెండు పశువులు ఎర్తింగ్ వైర్ తగలడంతో అక్కడిక్కడే మృతి చెందాయన్నారు. పలుమార్లు సంబంధిత విద్యుత్‌శాఖాధికారులకు ట్రాన్స్‌ఫార్మర్‌తో తొలిగించి వేరే చోట ఏర్పాటు చేయాలని కోరినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు తగు చర్యలు తీసుకోని ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలిగించి వేరే చోట ఏర్పాటు చేసేలా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

శిథిలావస్థ వాటర్ ట్యాంక్‌ను తొలిగించాలి

అసంపూర్తిగా నిలిచిన తాగునీటి సరఫరా ట్యాంక్

శిథిలావస్థకు చేరుకున్న నీటి సరఫరా ట్యాంక్

నిజాంపేట్, మే 16 : కొన్నేండ్లుగా గ్రామానికి తాగు నీటిని అందించిన వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరుకున్నది. అది కూలి ఎలాంటి ప్రమాదం జరగక ముందే అధికారులు స్పందించి వాటర్ ట్యాంక్‌ను తొలిగించాలని గ్రామస్తులు కోరుతున్నారు. మండకేంద్రమైన నిజాంపేట్ గ్రామంలోని బాలికల పాఠశాల ఆవరణలో తాగు నీటి సరఫరా కోసం నిర్మించిన ట్యాంక్ ప్రస్తుతం శిథిలావస్థకు చేరి చిన్నపాటి గాలులకు కదలడంతో చుట్టు పక్కల గల స్థానికులు, పాఠశాల విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నూతన ట్యాంక్‌ను మంజూరు చేయించి నిర్మాణం చేపట్టినప్పటికీ అసంపూర్తిగా నిలిచి పోయింది. ట్యాంక్ నిర్మాణం ఎనభైశాతం పూర్తయినప్పటికీ కాంట్రాక్టర్ బిల్లులు రాకపోవడంతో పనులు నిలిపి వేశామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాలలు పున: ప్రారంభం కాకముందే ఉన్న నీటి ట్యాంకును తొలగించి, నూతన ట్యాంక్ నిర్మాణం పూర్తి చేయుటకు సహకరించాలని గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

వృద్ధురాలు అదృశ్యం

సుశీలమ్మ

పటాన్‌చెరు, మే 16 : పటాన్‌చెరు పోలీసు స్టేషన్ పరిధిలోని శాంతినగర్ కాలనీకి చెందిన వంకదార సుశీలమ్మ (86) అదృశ్యమైంది. ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించకపోవడంతో శుక్రవారం కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారని ఎస్సై కోటేశ్వర్ రావు తెలిపారు. ఈ నెల 14 నుంచి కనిపించడం లేదని, ఆచూకీ తెలిసిన వారు 87 1258 1514 నంబర్‌కు ఫోన్ చేయలని కోరారు.

జీహెచ్ఎంసీ పరిధిలో బార్లకు దరఖాస్తులు

పటాన్‌చెరు, మే 16 : జీహెచ్ఎంసీ పరిధిలోని పటాన్‌చెరు, రామచంద్రాపురం కార్పొరేట్ వార్డులో బార్లు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలని సంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ అధికారి, సీ నవీన్‌చంద్ర, పటాన్‌చెరు ఎక్సైజ్ ఎస్‌హెచ్‌వో పరమేశ్వర్ గౌడ్ ప్రకటనలో తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో మూతపడిన, రెన్యువల్ కానీ స్థానంలో నోటిఫికేషన్ జారీ చేశారు. ప్రభుత్వం బార్లకు నోటిఫికేషన్ జారీ చేసిందని, ఆసక్తి గల వారు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. జూన్ 6 తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ప్రతి రోజూ ఉదయం 10.30 గంటలను సాయంత్రం 5 గంటల వరకు డిప్యూటీ కమిషనర్ కార్యాలయం సంగారెడ్డి, రంగారెడ్డి, హైదరాబాద్, కమిషనర్ కార్యాలయం హైదరాబాద్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకోనే వారు మూడు ఫొటోలు, రూ. లక్ష డీడీ తీసుకొని సమర్పించాలన్నారు. ఆధార్, పాన్‌కార్డు దరఖాస్తుకు జాత చేయని, జూన్ 13న ఎక్సైజ్ కమిషన ర్ హరికిషన్ సమీక్షలో డ్రా తీస్తారని పేర్కొన్నారు.

సిద్ధి వినాయక ఆలయాల్లో పూజలు

జహీరాబాద్, మే 16 : మండలంలోని రేజింతల్ గ్రామ శివారులో స్వయంభూవుగా వెలిసిన సిద్ధివినాయక ఆలయ భక్తుల దర్శనాలతో సందడిగా మారింది. సంకష్టహర చతుర్థి దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం నుంచే ఆలయ పూజరులు స్వామి వారిని అభిషేకం, హారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. మన రాష్ట్రం నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. మండలంలోని హద్నూర్‌లోని వరసిద్ధివినాయక, చీకూర్తి గ్రామంలోని సిద్ధి వినాయక ఆలయాల్లో కూడా సంకష్టహర చతుర్థి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పరిసర గ్రామాలకు చెందిన భక్తులు తరలివచ్చి స్వామి వార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఆయా ఆలయాల కమిటీ సభ్యులతో పాటు ఆయా ఆలయాల్లో పలువురు దాతలు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా ఆలయాల కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

ఝరాసంగం, మే 16 : మండలంలోని కృష్ణపూర్‌లో ఉపాధి హామీ పథకం కింద కూలీలు చేపడుతున్న పనులను ఏపీడీ పూజ పరిశీలించారు. శుక్రవారం గ్రామంలోని కూలీలు చేపడుతున్న వరద నీటి మళ్లింపు పనులనను ఆమె పరిశీల